రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
ప్రకాశం



జిల్లా వార్తలు
మంగళవారం | 7-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 637 పేజీలు: 2 వెల : రూ.7

# మర బోట్ల మాయంపై..

# కీలక భేటీ

* ఏపీలోకి అక్రమంగా చొరబడిన మర బోట్లు
* మరబోట్లను పట్టుకున్న స్థానిక జాలర్లు
* జువ్వలదిన్నె హార్బర్లో మర బోట్లు భద్రపరిచిన మత్స్యకారు పెద్దలు
* జువ్వలదిన్నె హార్బర్ నుంచి మాయమైన తమిళనాడు బోట్లు
* బోట్ల మాయంపై నాలుగు జిల్లాల తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల సమావేశం
* ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల నుంచి భారీగా హాజరైన మత్స్యకారులు
* 160 గ్రామాల కాపులు, మత్స్యకారులు భేటీ
* తమిళనాడు మత్స్యకారుల అక్రమ చొరబాటు, దాడుల నివారణ పై చర్చ





**జరగమల్లి/ సింగరాయకొండ, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** తమిళనాడు జాలర్లు మరబోట్లతో ఏపీలోకి అక్రమంగా చొరబడి మత్స్య సంపదను దోచుకెళ్లుతూ తమ జీవనోపాధి దెబ్బతీస్తున్నారని నాలుగు జిల్లాల్లోని 160 గ్రామాల మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ప్రకాశం నెల్లూరు బాపట్ల గుంటూరు జిల్లాల్లోని మత్స్యకారులు సింగరాయకొండ మండలం పాకల పోతయ్య గారి పట్టపు పాలెంలో కీలక సమావేశం నిర్వహించారు. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లో ఉంచిన తమిళనాడుకు చెందిన నాలుగు బోట్ల మాయంపై వాడివేడి చర్చ జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న తమిళనాడుకు చెందిన ముగ్గురిని కాపులు బహిరంగంగా విచారించారు. మీహార్బర్లో శంకుస్థాపన నేపథ్యంలో.. ఓ పోలీసు అధికారి సూచనలతో బోట్లను పక్కకు పెట్టామని విచారణలో ఇద్దరు నిందితులు చెప్పగా. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని గట్టిగా నిలదీయగా.. ఓ నేత పోద్బలంతోనే బోట్లను విడిచి పెట్టినట్లు చెప్పి, తాను తప్పు చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ సమావేశానికి భారీగా మత్స్యకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన కాపులు, పెద్దలు మాట్లాడారు. 20 ఏళ్లుగా తమిళనాడుకు చెందిన బోట్లు ఆక్రమంగా జలాల సరిహద్దులు దాటి రాష్ట్ర తీరంలోని చొరబడి మత్స్య సంపదను దోచుకెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కడలిని నమ్ముకొని బతికే తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆక్రమంగా వేట సాగిస్తున్న పుదుచ్చేరి, కరైకల్కు చెందిన నాలుగు బోట్లను ప్రాణాలను ఫణంగా పెట్టి పట్టుకున్నా. వీటిని 180 మత్స్యకార గ్రామాల కాషల ఏకాభిప్రాయంతో నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె వీపింగ్ హార్బర్లో భద్రపరిచామని. వాటి రక్షణ బాధ్యత ఇసుకపల్లె, కొత్తబంగారుపాలెం, తాటిచెట్లపాలెం, పాతపాలెం గ్రామాల కాపులకు అప్పగించామన్నారు. వారు బోట్లకు కావలాగా పాతపాలెంకు చెందిన శెట్టిని నియమించినట్లు చెప్పారు. ఇసుకపల్లెకు చెందిన కాపు తోటయ్య, బంగారుపాలెంకు చెందిన జాలిరెడ్డికి నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ క్రమంలో గత నెలలో నాలుగు బోట్లు జువ్వలదిన్నె హార్బర్ నుంచి అదృశ్యమయ్యాయని వివరించారు. బహిరంగ విచారణలో భాగంగా ఈ వ్యవహారంలో ఎవరి హస్తం ఉందో బయట పెట్టాలని ఆ ముగ్గురిని గట్టిగా నిలదీశారు. దీంతో గత నెల 12న హార్బర్లో శంకుస్థాపన ఉన్న నేపథ్యంలో, అడ్డుగా ఉన్న బోట్లను ఓ పోలీసు అధికారి సూచనలతో పక్కకు పెట్టామని విచారణలో శెట్టి, జాలిరెడ్డి తెలిపారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


## ప్రకాశం

### స్పెషల్ ఆఫీసర్‌గా విజయ కుమార్ బాధ్యతల స్వీకరణ



**ఉలవపాడు, ఏప్రిల్6(జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలోని బద్దిపూడి, భీమవరం పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్‌ను నియమిస్తూ కలెక్టర్ పి. రాజబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 2వ తేదీతో అన్ని పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా మండల వ్యవసాయాధికారి డి. విజయ కుమార్ సోమవారం భీమవరం, బద్దిపూడి గ్రామపంచా యతీలకు స్పెషల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

### మాజీ సర్పంచ్ మాలకొండారెడ్డి మృతి



**లింగసముద్రం, ఏప్రిల్ 6(జాతీయ వార్త):** లింగసముద్రం మాజీ సర్పంచ్, సీనియర్ రాజకీయ నాయకులు మునగల మాలకొండారెడ్డి(75) సోమవారం సాయంత్రం మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటి వద్దనే చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2001-06 మధ్యలో ఆయన లింగసముద్రం సర్పంచ్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అనుచరుడిగా లింగసముద్రంలో రాజకీయాలలో రాణించారు. మాలకొండారెడ్డి మృతి చెందడంతో రామకృష్ణాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

### కొత్తూరి సుధాకర్‌కు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం పరామర్శ



**కందుకూరు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఒంగోలులోని సంఘమిత్ర ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వాసవి నగర్‌లో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను కందుకూరు మాజీ శాసనసభ్యులు దివి శివరాం సోమవారం పరామర్శించారు. డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు మందులు వాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని శివరాం సూచించారు. శివరాం వెంట కందుకూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు , ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముక్కాల మయూరినాథ్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర తదితరులు ఉన్నారు.

### వైభవంగా కోదండ రాముని చక్రస్నానం



**కందుకూరు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** కందుకూరు పెద్ద బజార్ కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమ వారం వైభవంగా చక్రస్థానం నిర్వ హించారు. టీటీడీ వేద పండితులు గుడివర్తి వెంకట దీక్షితులు ఆధ్వ ర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఎంతో వైభ వంగా భక్తుల మధ్య ఉత్సవ విగ్రహాలకు చక్రస్థానం నిర్వహిం చారు. అంతకుముందు కోదండ రామస్వామి వారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కొనిజేటి రవికుమార్, అనిల్ కుమార్ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీను, వైఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పుల మధు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పాదయాత్ర

- 10 నుంచి 2 వరకూ సీపీఐ ఆధ్వర్యంలో
- అనంతపురం నుండి బండ్లపల్లి వరకు
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు
- వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**కందుకూరు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల10వ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనటువంటి వి బి జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. గ్రామాల్లో పనులు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అధికారాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేది అని నేడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సివుంటుందన్నారు. దీంతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేసే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. అలాంటి పథకాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 12వ తేదీ బండ్లపల్లి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభను కార్మికులు కర్షకులు శ్రామికులు ప్రజలు వేలాదిమందిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, బొజ్జ చంద్రమోహన్, ఉప్పుటూరి మాధవరావు, నీలిశెట్టి నర్సయ్య, లక్ష్మీనారాయణ, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జమ్మలమడుగు రవి, కంకనాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## స్వర్ణ గ్రామం కార్యాలయం తనిఖీ



**కందుకూరు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** కందుకూరు మండలంలోని కొండముడుసుపాలెం స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని సోమవారం మండల తహసీల్దార్ మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తొమ్మిది మంది సిబ్బంది గాను ఐదుగురు హాజరైయ్యారని. ఇద్దరికి మూమెంట్ జారీ చేశామని మరో ఇద్దరూ సెలవులో వున్నారని తెలిపారు. సిబ్బంది పనితీరుని ఆఫీస్ పరిసరాల పరిశుభ్రత పై మెరుగుపరుచుకోవాలి ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రేషన్ షాపు తనిఖీ చేసి, బియ్యం ఇతర సరుకుల నాణ్యత, పరిమాణాలని పరిశీలించి.స్టాక్ బోర్డు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీలర్‌కి సూచించారు.



## నారా లోకేష్‌తో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ


- కందుకూరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ



**కందుకూరు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం విజయవాడలోని ఉండవల్లి ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ఇతర కార్యక్రమాల గురించి లోకేష్ కి నాగేశ్వరరావు వివరించారు. అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తుండడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల గురించి మంచి దృష్టికి తీసుకెళ్లారు. వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనరిక్ ఆదరణ అంతంతే...

- అవగాహన లేక వినియోగించని ప్రజలు



**ఉలవపాడు, ఏప్రిల్ 6 (జాతీయ వార్త):** తక్కువ ధరలకు లభించే జనరిక్ మందులు అందుబాటులో ఉన్నా వాటిపై ప్రజల్లో ఆదరణ మాత్రం నామ మాత్రంగా ఉంటుంది. ప్రజలకు వాటిపై అవగాహన కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో బ్రాండెడ్ మందులనే వాడుతుండడంతో వాటి ధరలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఔషధ దుకాణాల్లో మందుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ఏ చిన్నమందు గోలి తీసుకున్నా ధరలు మాత్రం భారీగా ఉంటు న్నాయి. బ్రాండెడ్ మందుల పేరుతో రోగుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2002 కోడ్ ఆఫ్ మెడికల్ ఎథిక్స్ నిబంధ న ప్రకారం సాధ్యమైనంత మేరకు జనరిక్ పేర్లతో మందులను సూచించాలని కానీ ఈ ఆదేశాల అమలు పై పర్యవేక్షణ లేదని బ్రాండెడ్ మందులు రాయడం నేరమేమీ కాకపోవడంతో వైద్యులు పట్టించుకోవడం లేదని నిర్వాహకులు తెలిపారు. అయితే ఫార్మా కంపెనీలు తమ మందులను వైద్యుల ద్వారా ప్రచారం చేస్తాయి. దీని కోసం వారికి ప్రత్యేక బహుమతులు అందిస్తాయి. అయితే జనరిక్ మందులను ప్రోత్సహిస్తే మాత్రం. వైద్యులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని వారు తెలిపారు. అయితే బ్రాండెడ్ మంతులు హోల్ సెల్ లో వారికి తక్కువ ధర పలికినా అమ్మే సమయంలో మాత్రం వాటి ధర మూడింతలకు పైగా వేస్తూ నిలువు దోపిడి చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పేద వాడి పై ఔషద భారం తగ్గించే జనరిక్ మందుల వినియోగం పై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల అవగాహన లేకపోవడంతో పేదల భారం పడుతుంది. అం తేకాకుండా వైద్యులు కూడా బ్రాండెడ్ మందులే రాస్తుండటంతో భారమైనా పెద్ద కంపెనీల మందులే కొనుగోలు చేస్తుండటంతో రోగుల జేబులకు చిల్లులు తప్పడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. జనరిక్ పేరు మాత్రమే రాయలన్న నిబంధన ఉన్నా అమలు కాక జనానికి వారు సూచించిన మందులే కొనాల్సిన పరిస్థితులు తలెత్తున్నాయనే వ్యాఖ్యలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546